విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు జిల్లా

శనివారం 6 సెప్టెంబరు, 2025 4 పేజీలు

నారాయణలో ఘనంగా గురుపూజోత్సవ వేడుకలు

విశాలాంధ్ర- నెల్లూరు టౌన్:ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా నగరంలోని స్థానిక హరినాధపురం నారాయణ జూనియర్ కళా శాలలో శుక్రవారం గురుపూజోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నారాయణ విద్యాసంస్థల జనరల్ మేనేజర్ వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి హాజరై ఉపాధ్యాయులను అధ్యాపకులను పూల మాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించి సన్మానించారు. విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేయడంలో, సమాజ నిర్మాణంలో గురువులది గొప్ప పాత్ర అని వారి సేవలను కొనియాడారు. ఉపాధ్యాయ వృత్తిలో ఉంటూ దేశానికి రాష్ట్రపతి స్థాయికి ఎదిగిన భారత మాజీ రాష్ట్రపతి స్వర్గీయ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి రోజున గురుపూజోత్సవాన్ని జరుపుకుంటామని, ఆయన్ను ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరూ వారి అడుగుజాడలలో నడవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నారాయణ కళాశాలకు చెందిన ఏజిఎంలు, డీజీఎంలు, ప్రిన్సిపాల్ లు, అధ్యాపకులు సిబ్బంది పాల్గొన్నారు

మోడల్ ప్రైమరీ స్కూల్స్‌ను
విజయవంతం చేయవలసిన బాధ్యత టీచర్లదే: కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: ఐదు పది సంవత్సరాలలో విద్య వ్యవస్థలో వచ్చే మార్పులు దృష్టిలో ఉంచుకొని టీచర్లు తనుగుణంగా శిక్షణ పొందాలని జిల్లా కలెక్టర్ ఓ .ఆనంద్ అన్నారు. ఆదివారం స్థానిక కలెక్టర్ కార్యాలయంలోని తిక్కన ప్రాంగణంలో జిల్లా విద్యాశాఖ మరియు సమగ్ర శిక్ష సంయుక్త ఆధ్వర్యంలో గురుపూజోత్సవ వేడుకల కార్యక్రమాన్ని నిర్వహించారు. తొలిత డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు బహికరించి జ్యోతి ప్రజ్వలన అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎంపీ ఎస్(మోడల్ ప్రైమరీ స్కూల్) వ్యవస్థను విజయవంతంగా నడిపించే బాధ్యత టీచర్ అదే అన్నారు. జిల్లాలో ప్రైవేటు ప్రభుత్వ పాఠశాలల్లో 50 శాతం వంతున విద్యార్థులు విద్యని అభ్యసిస్తున్నారన్నారు. ప్రభుత్వ ప్రైవేటు స్కూలు యాజమాన్యాలు సమన్వయంతో పని పనిచేసే విద్యా వ్యవస్థలో మార్పులు తేవచ్చు అన్నారు.అందరూ మన పిల్లలులేని భావించాలన్నారు. నాణ్యతతో కూడిన విద్యను విద్యార్థులకు అందించాలన్నారు. టీచర్లు నాణ్యమైన విద్యను బోధించే విధంగా తమ వంతు నిరంతర కృషి చేయాలన్నారు. జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ మాట్లాడుతూ ముందుగా గురుపూజోత్సవం, ఓనం పండుగ, మిలాడిన-బి పండుగ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. గురుపూజోత్సవం నాడు ఈ సందర్భంగా గురుతత్వాని స్మరించుకోవడం ధర్మమని కొనియాడారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం పెం పొందుతున్న ఈ తరుణంలో ఉపాధ్యాయులు తదనుగుణంగా తెర్ఫీదు పొందాలన్నారు. జీవితంలో మర్చిపోలేని వ్యక్తులు తల్లిదండ్రుల తర్వాత గురువులే అన్నారు. జీవితం గురించి నేర్పించే జీవనమూర్తులు గురువులని కొనియాడారు. నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి నుంచి రాష్ట్రపతి పదవిని అలంకరించిన వ్యక్తి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ అని అదేవిధంగా అబ్దుల్ కలాం కూడా ఉన్నారన్నారు. సర్ అనే గౌరవం టీచర్ కే దక్కుతుందని అభిప్రాయపడ్డారు. ఏసీ నగర్ ప్రభుత్వ స్కూల్ ని దత్తత తీసుకోవడం జరిగిందని తెలిపారు. ప్రతి స్కూల్లో కూడా ఒక వెయిటింగ్ హాలు ఉండాలని అభిప్రాయపడ్డారు. తొలుత జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ బాలాజీ రావు మాట్లాడుతూ జిల్లాలో 15 మంది స్కూల్ అసిస్టెంట్లు 25 మంది సెకండ్ గ్రేడ్ టీచర్లు ఇద్దరు స్కౌట్ టీచర్లకు ఉపాధ్యాయ అవార్డులు బకరించడం జరిగిందన్నారు. గురుపూజోత్సవ ఆవశ్యకతను వివరించారు!ఈ కార్యక్రమంలో ఆర్టీసీ రీజనల్ చైర్మన్ సురేందర్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి విజయకుమార్, సమగ్ర శిక్ష అభియాన్ సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం ఉత్తమ ఉపాధ్యాయు లను సముచిత రీతిలో సత్కరించి మెమెంటోలు బహుకరించారు.

సర్వేపల్లి రాధాకృష్ణన్ సేవలు చిరస్మరణీయం
ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: భారత మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధా కృష్ణన్ సేవలు చిరస్మరణీయమని కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. శుక్రవారం జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా నగరంలోని విపిఆర్ నివాసంలో డాక్టర్ సర్వేపల్లి రాధా కృష్ణన్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సర్వేపల్లి రాధాకృష్ణన్ సేవలను గుర్తు చేసుకున్నారు. విశిష్ట తత్వవేత్త, విద్యావేత్త, రాజనీతిజ్ఞుడిగా భారతీయ తత్వశాస్త్రాన్ని ప్రపంచానికి చాటిన గొప్పవ్యక్తి అని కొనియాడారు. ఆయన చేసిన బోధనలు, విద్యారంగంలో ఆయన చేసిన కృషి, వినయంతో కూడిన స్వభావం నేటి సమాజానికి స్ఫూర్తిదాయకమన్నారు. కార్యక్రమంలో కోడూరు కమలాకర్ రెడ్డి, కోవూరు మండల పార్టీ అధ్యక్షులు కొల్లారెడ్డి సుధాకర్ రెడ్డి, మాజీ అధ్యక్షులు ఇంత మల్లారెడ్డి, జొన్నవాడ ఆలయ చైర్మన్ తిరుమూర్ అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు

జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ప్రజలకు, ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. భారత మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధా కృష్ణన్ జీవితం నేటి యువతకు ఆదర్శప్రాయమని అన్నారు. ఉపాధ్యాయుడిగా ఉత్తమ సేవలందిస్తూనే దేశ సమగ్రతకు విశేష కృషి చేశారని గుర్తు చేశారు. ఆయన తన జీవితంలో ఎక్కువ భాగం భారతీయ విద్య మరియు భారతీయ తత్వశాస్త్రాన్ని సుసంపన్నం చేయడానికి అంకితం చేశారని చెప్పారు.

కలెక్టర్ ఆదేశాలు బేఖాతరు.....
వేరబోట్లపల్లిలో యధావిధిగా అక్రమ భవన నిర్మాణం
చెక్ డ్యామ్ లో అడ్డంగా నిర్మిస్తున్న భవనానికి రెవెన్యూ, పంచాయితీ అధికారులు వత్తాసు

విశాలాంధ్ర-కలువాయి: కలువాయి మండలంలోని వెరుబ ట్లపల్లి గ్రామంలో చెక్ డ్యామ్ నందు అక్రమంగా నిర్మిస్తున్న భవన నిర్మాణం పై జాతీయ దినపత్రిక విశాలాంధ్ర లో వచ్చిన వరుస కథనాలకు స్పందించిన జిల్లా కలెక్టర్ ఆనంద్ వెంటనే ఇరిగేషన్ అధికారులు వెళ్లి చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశించారు. అందులో భాగంగా జులై 30 న ఇరిగేషన్ ఏ ఈ ఈ హరికృష్ణ , రెవెన్యూ అధికారులు కలసి విచారణ చేసి సర్వే నెంబర్ 850 నందు దాదాపు 200 అంకణాల భవనాన్ని అక్రమంగా వాగు పోరంబోకు భూమి లో నిర్మిస్తున్నట్లు నిర్ధారించి, కూల్చివేయాలంటూ ఇరిగేషన్ ఏఈఈ హరికృష్ణ రెవెన్యూ అధికారులకు, పంచాయతీ కార్యదర్శి కి నివేదిక ఇచ్చినప్పటికీ ఏమాత్రం కొంచెం కూడా భయం లేకుండా రెవెన్యూ అధికారి వీఆర్వో తాసిల్దార్ కు చేతులు తడపగానే భవన నిర్మాణం సక్రమం అయిపోయింది. ఇటీవల మండలంలో ఎక్కడ చూసినా భూ ఆక్రమణలే అక్రమ కట్టడాలే ... అని మండల ప్రజలు గుసగుసలాడుతున్నారు. సాక్షాత్తు ఇరిగేషన్ అధికారి ప్రభుత్వ వాగు పోరంబోకు భూమిలో చెక్ డాం పరిధిలో నిర్మాణం చేపట్టినట్టు రిపోర్ట్ ఇచ్చినప్పటికీ కూడా నిర్మాణం ఆపకపోవడం పట్ల గ్రామస్తులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. రానున్న రోజుల్లో పశువులు నీరు తాగే దానికి కూడా స్థలం లేకుండా పోతుందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అవినీతికి పాల్పడి వాగు పోరంబోకు భూమిలో అక్రమ నిర్మాణం చేపడుతున్న వారిపై జిల్లా కలెక్టర్ దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

మేమింతే...... మా పని అంతే
రోడ్డు పక్కన గోతులు తీసి మార్జిన్ తోలుతున్న వైనం

విశాలాంధ్ర - కందుకూరు : కందుకూరులోని అధికారుల తీరు ఆశ్చర్యాన్ని గురిచేస్తుంది కాంట్రాక్టర్ దగ్గర కుదుర్చుకున్న లోపాయి కారి ఒప్పందాల వల్ల ప్రజలకు ఏమైనా పరవాలేదు అనే విధంగా తయారు అయ్యారు. కందుకూరు పట్నంలోని మార్కెట్ యార్డ్ నుండి వెంకటాద్రిపాలెం మున్సిపాలిటీ పరిధి వరకు శాసనసభ్యులు ఆదేశాలతో రోడ్ ఏర్పాటు చేశారు అయితే ఆ రోడ్డుకి ఇరువైపులా మేరవ తోలించవలసిన బాధ్యత సదరు కాంట్రాక్టర్ కు ఉన్నప్పటికీ ఆ కాంట్రాక్టర్ అధికారుల అండదండలతో రోడ్డు ఇరువైపులా రెండు అడుగుల లోతు గుంట లు తోవ్వుతూ అక్కడ మట్టి తీసి రోడ్డు ఇరువైపులా వేస్తున్నారు రేపు వర్షం కురిసిన సమయంలో మళ్ళీ ఆ మట్టి కారి అదే గుంటలోకి వెళ్లే అవకాశం ఉంది పర్యావసానంగా వాహన చోదకులు మరియు కాలినడకని వెళ్లేవారు ,మార్జిన్ తప్పితే ప్రమాదపు అంచులు కుచేరుతారు అనే విషయాన్ని తెలిసినప్పటికీ కూడా అధికారులు కాంట్రాక్టర్లకు మేలు చేయాలని యోచనలో ఉన్నారు ఈ విషయమై పంచాయతీరాజ్ డిఇ నీ విశాలాంధ్ర వివరణ కోరగా సైడు మార్జిన్ రెండు మూడు అడుగులు లోతు తీయడం కరెక్ట్ కాదు కదా సార్ అని అడగగా మట్టి తీసుకోవచ్చు అని చెప్పి సమాధానం ఇచ్చారు కావున పై అధికారులు వర్క్ ఆర్డర్ పరిశీలించి ప్రజలకు మేలు చేసేటువంటి పని చేయాలి తప్ప మనం చేసే పనిని పదిమంది వేలెత్తి చూపేలా ఉండకూడదని సదరు అధికారికి నచ్చచెప్పి మంచి చేయాలని స్థానికులు గుసగుసలాడుతున్నారు

మేరిగ రేవంత్ చక్రవర్తికి శుభాకాంక్షలు

విశాలాంధ్ర- రాపూరు: రాపూరు ప్రభుత్వ ఆసుపత్రిలో ట్రైనింగ్ డాక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన ఉమ్మడి నెల్లూరు జిల్లా నెల్లూరు స్థానిక సంస్థల ఎమ్మెల్సీ మేరిగా మురళీధర్ తనయుడు డాక్టర్ మేరిగా రేవంత్ చక్రవర్తిని రాపూరు ప్రముఖ ఆర్ ఎంపి డాక్టర్ కందుకూ రు చంద్రశేఖర్,డాక్టర్ కందుకూరు మస్తాన్ బాబు లు శాలువా కప్పి పుష్ప గుచ్ఛంలు అందజేసి శుభా కాంక్షలుతెలిపారు. వీరితో పాటు మెడికల్ షాపు యజమాని తుమ్మ ల పల్లి రాజశేఖర్ పలువురు పాల్గొ న్నారు.

ఒకరి నేత్రదానంతో ఇద్దరికి చూపు ప్రసాదించవచ్చు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు:ఒకరి నేత్రదానంతో ఇద్దరికీ చూపు ప్రసాదించ వచ్చని జిల్లా అంధత్వ నివారణ సంస్థ ప్రోగ్రాం మేనేజర్ డాక్టర్ ఎం. శార్వాణి అన్నారు. స్థానిక వేదాయ పాలెంలోని నెల్లూరు స్కూల్ ఆఫ్ నర్సింగ్ నందు 40వ జాతీయ నేత్రదాన పక్షోత్సవాలు నిర్వహించారు. జిల్లా పీ.హెచ్.పీ అధ్యక్షులు శాఖవరపు వేణుగోపాల్ మాట్లాడుతూ జిల్లా అంధత్వ నివారణ సంస్థ మరియు వివిధ స్వచ్ఛంద సంస్థల సహకారంతో జిల్లాలో పలుచోట్ల అవగాహన సదస్సులు, ర్యాలీలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. సర్వేంద్రియానం నయనం ప్రధానం అంటారని, అలాంటి నేత్రదానాన్ని ప్రతి ఒక్కరు ప్రోత్సహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పీహెచ్‌పీ సభ్యులు కే.రామ రాఘవయ్య, బి.శంకర్రావు నర్సింగ్కాలేజీ కరస్పాండెంట్ పామూరు మల్లికార్జున,శిల్ప, సుప్రియ పాల్గొన్నారు.

వేలంలో లడ్డూను దక్కించుకున్న ఈగలపాటి సాయి

విశాలాంధ్ర-కావలి: కావలి పట్టణ గ్రామ దేవత శ్రీకలుగోల శాంభవి దేవి ఆలయ ప్రాంగణంలో గత తొమ్మిది సంవత్సరముల నుండి గణేష్ ఉత్సవ కమిటీ మానస సెంటర్ వారు నిర్వహిస్తున్న గణేష్ నవరాత్రి ఉత్సవ ములలో భాగంగా 9వ సంవత్సరం స్వామివారి లడ్డు మహా ప్రసాదం 54 కేజీలు నిన్న సాయంత్రం ఐదు గంటలకు బహిరంగ వేలం పాట నిర్వహించినారు పైవేలం పాటలో భక్తులందరూ విరివిగా పాల్గొని పాడినారు. ఈగల పాటి సాయి, హరిప్రియ దంపతులు 5,22,000 ల రూపాయలకు పై దంపతులు స్వామివారి లడ్డు ప్రసాదాన్ని స్వీకరించారు.

ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ

విశాలాంధ్ర -దగ్గదర్తి:కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి చేతుల మీదుగా 31 మంది లబ్ధిదారులకు సంబ ధించిన రూ.18,07,248 ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. శు క్రవారం కావలి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో వీటిని లబ్ధిదారులకు ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతూ వివిధ హాస్పిటల్స్ లో చికిత్స పొందిన వారు ముఖ్యమంత్రి సహాయ నిధి కొరకు మన కార్యాలయం నుండి దరఖాస్తు చేసుకోవడం జరిగిందని తెలిపారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకోవచ్చని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ పోతుగంటి అలేఖ్య, టీడీపీ కావలి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

జిల్లా రైతు వింగ్ వైస్ ప్రెసిడెంట్ గా కట్టా

విశాలాంధ్ర -వలేటివారిపాలెం: వై.యస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మాజీ ఎమ్మెల్యే కందుకూరు నియోజకవర్గ వైసీపీ పార్టీ ఇంచార్జీ బుర్రా మధుసూదన్ యాదవ్ సూచనల మేరకు నెల్లూరు జిల్లా రైతు వింగ్ వైస్ ప్రెసిడెంట్ గా కట్టా హనుమంతరావు ను నీయమిస్తూ గురువారం పార్టీ కార్యాలయంలో నుండి ఆదేశాలు వచ్చాయి. వైసీపీ పార్టీ లో కష్టపడి పనిచేసిన ప్రతి ఒక్కరికీ గుర్తింపు ఉంటుందని కట్టా హనుమంతరావు తెలిపారు. తనపై నమ్మకంతో నెల్లూరు జిల్లా రైతు వింగ్ వైస్ ప్రెసిడెంట్ గా అవకాశం కల్పించిన పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి కి , బుర్రా మధుసూదన్ యాదవ్ కు, వైసీపీ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం చేస్తున్న ఎప్పటికప్పుడు ప్రజల ముందుకు తీసుకెళ్తానని అన్నారు. 2029 లో వైసీపీ పార్టీ గెలుపే లక్ష్యంగా పని చేస్తానని అన్నారు.

రైతు నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ పిలుపు

విశాలాంధ్ర కందుకూరు: రాష్ట్రంలో రైతులు ఎరువులు అందక,యూరియా కోసం పగలంతా పడిగాపులు పడుతూ అల్లాడిపోతున్నారు. పంటలు దక్కించుకోవడానికి ఒక బస్తా ఎరువు దొరక్క అన్నదాత ఆరాటపడుతున్నా ప్రభుత్వానికి కనీసం చీమ కుట్టినట్టు అయినా లేదని అందుకే రైతుకు మద్దతుగా ఈనెల తొమ్మిదో తారీఖున రైతులు అడిగినంతగా యూరియా సప్లై చేయాలని డిమాండ్ చేస్తూ రైతు నిరసన కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు మాజీ శాసనసభ్యులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు రాష్ట్ర వ్యాప్తంగా రైతుల పక్షాన జరిగే కార్యక్రమంలో కందుకూరు నియోజకవర్గం రైతులు, రైతు కూలీలు, రైతు పక్షపాత వాదులు అందరూ పాల్గొనాలని కోరారు. యూరియా అమ్మకాల్లో భారీ కుంభకోణానికి పాల్పడి బ్లాక్ మార్కెట్లో అధిక ధరలకు అమ్ముతుంటే అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. రైతులను క్యూలైన్లలో ఇబ్బంది పాలు చేస్తున్న ఇది మంచి ప్రభుత్వం కాదని దొంగ ప్రభుత్వం అని ఈ కూటమి ప్రభుత్వానికి బుద్ధి వచ్చే విధంగా 9వ తారీఖున జరిగే రైతు నిరసన కార్యక్రమంలో ఉదయం 10 గంటలకు కందుకూరు అంబేద్కర్ విగ్రహం వద్దకు రైతులందరూ హాజరై అనంతరం సబ్ కలెక్టర్కు ఇచ్చే వినతిపత్ర కార్యక్రమంలో పాల్గొనాలని బుర్రా మధుసూదన్ యాదవ్ తెలిపారు. రైతు బాగుంటేనే రాజ్యం బాగుంటుందని చంద్రబాబు నాయుడు ఎప్పుడు అధికారంలోకి వచ్చిన కరువు కరాళ నృత్యం చేస్తుందని, జగనన్న రాజ్యంలో రైతు రాజుగా వెలుగొందాడని ఆ రోజులు మళ్లీ తిరిగి రావాలంటే రైతులందరూ జగనన్న పిలుపు అందుకొని నిరసన కార్యక్రమంలో స్వచ్ఛందంగా అధిక సంఖ్యలో పాల్గొనాలని అన్నారు.

నేటి సమాజానికి ఆదర్శప్రాయుడు రాధాకృష్ణన్

- ముక్కు రాధాకృష్ణ గౌడ్

విశాలాంధ్ర- నెల్లూరు టౌన్: నెల్లూరు నగరంలోని చిల్డ్రన్స్ పార్క్ సెంటర్ వద్దనున్న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ విగ్రహానికి విక్రమ సింహపురి గణేష్ ఉత్సవ సమితి బిజెపి నాయకుల ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఆయన జయంతి ఉత్సవాలు నిర్వహించి ఘన నివాళులర్పించడం జరిగింది.పై కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి విక్రమ సింహపురి గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షులు ముక్కు.రాధాకృష్ణ గౌడ్ మాట్లాడుతూ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి ఉత్సవాన్ని సెప్టెంబర్ 5వ తేదీన దేశవ్యాప్తంగా ఉపాధ్యాయ దినోత్సవం గా జరుపుకుంటారని అలాగే ఉపాధ్యాయులను గౌరవించుకోవడం మరియు విద్య, సమాజానికి సేవ చేయడం తదితరమైన కృషి రాబోవు తరాలు గుర్తించే విధంగా గణనీయంగా అందరూ కృషి చేయాలని తద్వారా పై సేవలను ఆయనకు అంకితం ఇవ్వాలని పిలుపునిచ్చారు.అలాగే డాక్టర్ రాధాకృష్ణన్ తెలుగు బ్రాహ్మణ కుటుంబంలో జన్మించి మద్రాస్ ప్రెసిడెంట్ లోని తిరుత్తని ప్రాంతంలో నేటి తిరువళ్లూరు జిల్లాలో జన్మించారని ఆయన బాల్యమంతా తిరుత్తని తిరుపతి ప్రాంతాల్లో గడిచిందని తెలిపారు. అనంతరం కలకత్తా యూనివర్సిటీ, ఆంధ్ర యూనివర్సిటీ వంటి వాటిలో వి.సిగా పనిచేశారని ఆక్స్ఫర్డ్ యూనివర్సిటీలో సైతం ఆయన పని చేశారని 1931లో నైట్ హుడ్, 1954లో భారతరత్న, 1963 లో ఆర్డర్ ఆఫ్ మెరిట్ అనే అవార్డులను ఆయన దక్కించుకున్నారని అలాగే భారత దేశంలో దేశ తొలి ఉపాధ్యక్షుడిగా 1952 నుంచి 62 వరకు రెండవ అధ్యక్షుడిగా 62 నుంచి 67 వరకు ఆయన సేవలందించారని తెలిపారు. అలాగే ఆయన అనేక రచనలు చేశారని శాస్త్ర సాంకేతిక రంగాల పట్ల తత్వ శాస్త్రాల పట్ల ఆయనకు మక్కువ ఎక్కువ అని విద్యారంగానికి ఎనలేని కృషి చేశారని ఆయ న చేసిన కృషికి ఫలితంగా విద్యార్థి ఉపాధ్యాయ రంగాలు ఆయన్ని ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 5వ తేదీన ఆయన జయంతి సందర్భంగా ఘన నివాళు లర్పించి స్మరించుకోవడం జరుగుతుంది అని అన్నారు.పైకార్యక్రమంలో బిజెపి బాలాజీ నగర్ మండల అధ్యక్షుడు మింగా. కిరణ్ కుమార్, విక్రమ సింహపురి గణేష్ ఉత్సవ సమితి నాయకులు కిలారి. నాగూర్ స్వామి, జీకే. నాయుడు, డాంగే. నాయుడు, సుబ్బు, రాములు ఇతర కమిటీసభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

ఎం ఎల్ సి చంద్రశేఖర్ రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు:తాడేపల్లిలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో ఘనంగా జరిగిన ఉపాధ్యాయ దినోత్సవరాష్ట్రం లోని పలువురు ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం ఈ కార్యక్రమంలో సజ్జల రామకృష్ణారెడ్డి,ఎమ్మెల్సీ లేళ్ల అప్పి రెడ్డి, ఎం ఎల్ సికల్పలత హాజరు అయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయిలో 13 పూర్వపు జిల్లాల నుంచి 16 మంది ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించి మొమెంటో లు అందజేశారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ విద్యావ్యవస్థకు గురువులకు వైయస్ కుటుంబం ఎంతో విలువ,ప్రాధాన్యత ఇచ్చినది అన్నారు.వైయస్ రాజశేఖర్ రెడ్డి పులివెందులలో తన గురువు అయిన వెంకటప్పయ్య పేరు మీద వెంకటప్ప మెమోరియల్ స్కూల్ ను ప్రారంభించి పేద విద్యార్థులందరికీ కార్పొరేట్ విద్యను అందిస్తున్నారు. అనంతరం ఉత్తమ ఉపాధ్యాయులు ఎంపికైన 16 మందిని పెద్దలందరూ గౌరవంగా సత్కరించడం జరిగింది.

మండలంలో ఉత్తమ ఉపాధ్యాయులు

విశాలాంధ్ర-ముత్తుకూరు: మండలంలో 15 మంది ఉత్తమ ఉపాధ్యా యులుగా ఎంపికైనట్టు మండల విద్యాశాఖ అధికా రులు మధుసూదన్, హేమ సుందర్ లు తెలిపారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం మండలంలో ఉపాధ్యాయులను మొత్తం ఉపాధ్యాయులను ఎంపిక చేయడం జరిగిందని వారు తెలిపారు.. ఈ ఉత్తమ ఉపాధ్యాయులు ఎందుకనో అన్ని ఉపాధ్యాయ సంఘాలకు చర్చించి ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు.

SBFC **ఎస్‌బిఎఫ్‌సి ఫైనాన్స్ లిమిటెడ్**

రిజిస్టర్డ్ ఆఫీస్ : యూనిట్‌నం: 103, 1వ అంతస్తు, సీఅండ్‌బి స్క్వేర్, సంగం కాంప్లెక్స్, సిటీఎస్ నం.95ఎ, 127, అంధేరి కుర్లా రోడ్, చాకాల గ్రామం, అంధేరి(ఇ),ముంబై-400059 (టెలిఫోన్ : +91 22 67875300), ఫ్యాక్స్: +91 22 67875334 (WWW.SBFC.COM) కార్పొరేట్‌గుర్తింపుసంఖ్యయు67190ఎంహెచ్2008పిటిసి178270

బహిరంగ ప్రకటన

దిగువ పేర్కొన్న బ్రాంచ్ చిరునామా వద్ద తాకట్టు పెట్టబడిన బంగారు ఆభరణాలు ఎస్‌బీఎఫ్‌సీ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా **తేదీ: 23 సెప్టెంబరు, 2025 -ఉదయం 10.30 గంటలకు కింది బ్రాంచ్ చిరునామాలో** వేలం వేయబడునని ఇందుమూలంగా యావన్మంది ప్రజానీకానికి తెలియజేయడమైనది. వేలం వేయబడు బంగారు ఆభరణాలు, బకాయిలు చెల్లించుటలో విఫలమైన మా యొక్క వేర్వేరు ఖాతాదారుల లోన్ ఎకౌంట్లకు చెందినవి. ఈ రుణగ్రహీతలకు మా నుంచి వేలం నోటీసులు సక్రమంగా జారీ చేయబడినవి. వేలానికి పెట్టిన బంగారు ఆభరణాలు...ఈ కింద పేర్కొన్న బ్రాంచి వివరాలతో పాటు వేర్వేరు ఖాతాదారుల కస్టమర్ ఐడీతో అనుసంధానమై ఉన్న అన్ని ఎకౌంట్లకు చెందినవి.

నెల్లూరు బ్రాంచ్ చిరునామా: ఎస్‌బీఎఫ్‌సీ ఫైనాన్స్ లిమిటెడ్, బిల్డింగ్ నం: **16-2-561**, శంకర అగ్రహారం, ఇందిరా భవన్ రోడ్, కొత్తహాల్ దగ్గర, బ్యాంక్ఆఫ్ బరోడా ఎదుట, ధనలక్ష్మీ బ్యాంక్ పైన, నెల్లూరు జిల్లా, పిన్‌కోడ్: **524001.**

AP00030070, AP00202046, AP00446767, AP00479661, AP00482748, AP00516205, AP00538817, AP00542155, AP00580613, AP00638500, AP00653907, AP00662079, AP00664439, AP00666717, AP00676110, AP00678213, AP00678433, AP00679774, AP00679935, AP00679985, AP00683375, AP00684900, AP00685911, AP00686027

మరిన్ని వివరాల కొరకు, దయచేసి ఎస్‌బీఎఫ్‌సీ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క సంప్రదించు నంబరు(లు) : 18001028012 నందు సంప్రదించగలరు. (వేలం వేయబడు ఖాతాల సంఖ్యలు మార్చుటకు & ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండానే వేలాన్ని వాయిదా/రద్దు చేయుటకు ఎస్‌బీఎఫ్‌సీ ఫైనాన్స్ లిమిటెడ్ హక్కు కలిగియున్నది.)

ఉత్తమ ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం

విశాలాంధ్ర- కలువాయి: ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా శుక్రవారం కలువాయి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో కలువాయి మండలస్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వల్లూరు కృష్ణారెడ్డి (ఎస్ ఎ మ్యాథ్స్, జడ్పీహెచ్ఎస్ బద్వేలు), ఆర్.వి.కృష్ణా రెడ్డిగా(ఎస్ జి టి, (ఆదర్శ ప్రాథమిక పాఠశాల తెలుగు రాయపురం ఎస్ సి), డి.ఓబులమ్మ (ఎస్జిటి ఎస్ ఎం ఎస్ ఓ ఎయిడెడ్ ప్రాథమిక పాఠశాల,ఉయ్యాలపల్లి) వీరితో పాటు స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో జిల్లాస్థాయి అవార్డు పొందిన మండల విద్యాశాఖలో విధులు నిర్వహిస్తున్న టి.యానాదయ్య, కె.కృష్ణయ్య తదితరులకు మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి చేసిన సేవలు గురించి కొనియాడారు . ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ ఆర్ లక్ష్మీదేవి, జడ్పిటిసి బులగాకుల అనిల్ కుమార్ రెడ్డి , మండల విద్యాశాఖ అధికారి-1 పి .పద్మనాభం ఉపాధ్యాయ సంఘం బాధ్యులు జివి మురళీకృష్ణ ,నారాయణ రెడ్డి ,మస్తాన్ బాబు,రమణారెడ్డి, బి.మురళి, పెంచలరావు, ప్రసన్నకుమార్, సుధాకర్ సి ఆర్ ఎం టి నాగేశ్వరరావు, మహేష్ పాల్గొన్నారు.

కరుణామయి విద్యాలయంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర– రాపూరు: రాపూరు లోని కరుణామయి విద్యాలయంలో ప్రధానోపాధ్యా యులు పి. శంకరయ్య ఆధ్వ ర్యంలో శుక్రవారం సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఉపాధ్యాయ, ఉపాధ్యా యు నులకు ఆటలు పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు పాఠశాల ప్రిన్స్‌పాల్ వేంకట్రా యుడు, ప్రదానోపాధ్యాయులు శంకరయ్య చేతులు మీదుగా అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవం గురించి ఉపాధ్యాయులు వివరిం చడం జరిగింది. ఈ కార్యక్ర మంలో ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

రక్తదానం చేసిన నల్లూరి జనార్ధనరావు



విశాలాంధ్ర-కందుకూరు: ఒంగోలులోని కిమ్స్ హాస్పిటల్ నందు గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్న ఒక పేషెంట్ కి అత్యవసరంగా రక్తము అవసరము అని తెలుసుకున్న బ్లడ్ డోనర్స్ వాట్స్అప్ గ్రూప్ సభ్యుడు అయినా కందుకూరు పట్టణం సింహాద్రి నగర్ కి చెందిన నల్లూరి జనార్దన్ రావు వెంటనే స్పందించి ఒంగోలులోని కిమ్స్ హాస్పిటల్కి వెళ్లి రక్తదానం చేసారు. అత్యవసర సమయంలో రక్తదానం చేసిన నల్లూరి జనార్దన్ రావుకి పేషంట్ తరపు బంధువులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా కందుకూరు రెడ్ క్రాస్ సబ్ బ్రాంచ్ చైర్మన్ చన్నా వెంకట రామాంజనేయులు మాట్లాడుతూ నల్లూరి జనార్దన్ రావు ప్రతి మూడు నెలలకు ఒకసారి ఎవరైనా ఆపదలో ఉన్నవాళ్ళకి గానీ లేదా ఎక్కడైనా రక్తదాన శిబిరాలు జరుగుతున్నప్పుడు గానీ రక్తదానం చేస్తూ ఎంతోమంది ప్రాణాలను కాపాడారనీ జనార్దన్ రావు యొక్క సామాజిక బాధ్యత మరియు సేవా దృక్పథం అభినందనీయం మరియు స్ఫూర్తిదాయకమని ప్రశంసించారు. రక్తదానంలో కందుకూరు పట్టణ యువత చాలా చైతన్యవంతంగా సాటి యువతకు ఆదర్శవంతంగా ఉన్నారని అభినందించారు.

అంత్యక్రియలకు ఈగా రాజారెడ్డి ఆర్థిక సహాయం

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు మం డలం గోనుపల్లి గ్రామం లోని ఎగువ సంగం లో మృతి చెందిన చల్లా వెం కటయ్య కుటుంబ సభ్యులను పరామా ర్శించి వారికి 5000 రూపాయలు ఆర్థిక సహాయం గోనుపల్లి గ్రామ టీడీపీ అధ్యక్షులు ఈగా రాజారెడ్డి అందజేశారు.

చెంచు రెడ్డిని సన్మానించిన పూర్వపు విద్యార్థులు

విశాలాంధ్ర-రాపూరు: రాపూరులో 1990 లో సైన్స్ టీచర్ గా పనిచేసి న చెంచు రెడ్డి దంపతులను అప్పుడు 10వ తరగతి చదువుకోన్న పూర్వపు విద్యార్థులు ప్రస్తుతం మండల కో ఆప్షన్ సభ్యులు సయ్య ద్ సయాద్,టిడిపి మండల నాయ కులు మూరం రెడ్డి మధుసూదన్ రెడ్డి,టీచర్ ఖాదర్ భాషా,లెక్చరర్ అయూబ్,బ్యాంక్ మీరా ఖాసిం, టీచర్ ఫ్రాంక్,లాయర్ విజయ రామరాజు,సునీత రెడ్డి,ధజ్యాతి రెడ్డి,షామిమ్, సంపూర్ణ, పెంచలమ్మలు నెల్లూరులో టీచర్స్ డే సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిసి గురు దేవులను ఘనంగా సత్కరించి ఆశ్వీరధనలు అందు కున్నారు.

యూరియా కొరతపై

రైతుల అనుమానాలను నివృత్తి చేయాలి:ఎంపీ గురుమూర్తి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: ఆంధ్రప్రదేశ్‌లో రైతులు యూరియా కొరతతో ఇబ్బందులు పడుతున్నారని తెలుపుతూ తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి ఇటీవల కేంద్ర రసాయనాల, ఎరువుల మంత్రికి లేఖ రాశారు. ఖరీఫ్ 2025 సీజన్‌లో ఎరువుల కొరత రైతులను తీవ్రంగా ప్రభావితం చేస్తోందని, వెంటనే తగినంత యూరియా సరఫరా చేయాలని తన లేఖలో కోరారు. రాష్ట్రంలో యూరియా అవసరం సుమారు 39 లక్షల మెట్రిక్ టన్నులుగా ఉందని, అయితే అందుబాటులో ఉన్న నిల్వలు సరిపోవడం లేదని పేర్కొన్నారు. ఫలితంగా రైతులు ఎరువు కేంద్రాల వద్ద గంటల తరబడి క్యూలలో నిలబడాల్సి వస్తోందని, కొనుగోళ్లపై పరిమితులు విధించబడుతున్నాయని, దీని కారణంగా యూరియా ధరలు పెరగడం వలన పంట సాగుపై రైతులలో ఆందోళనలు పెరుగుతున్నాయని వివరించారు. ఈ నేపథ్యంలో కేంద్ర మంత్రి జగత్ ప్రకాశ్ నడ్డా ఎంపీ లేఖకు ప్రతిస్పందిస్తూ యూరియా సరఫరా వివరాలు వెల్లడించారు. 2025 ఏప్రిల్ 1 నుంచి ఆగస్టు 20 వరకు ఆంధ్రప్రదేశ్‌కు 6,33,940 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉంచామని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవసరం 4,08,451 మెట్రిక్ టన్నులు మాత్రమేనని తెలిపారు. అమ్మకాలు 4,76,160 మెట్రిక్ టన్నుల వరకు జరిగి, ప్రస్తుతం 1,57,780 మెట్రిక్ టన్నుల నిల్వలు ఉన్నాయని తెలిపారు. యూరియా సరఫరాలో ఎటువంటి ఇబ్బందులు లేవని, రాష్ట్రంలో అందుబాటు సక్రమంగా ఉందని మంత్రి స్పష్టం చేశారు. భవిష్యత్తులో సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తగా పర్యవేక్షించాలని, ఏవైనా ఇబ్బందులు వస్తే వెంటనే పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని తన శాఖ అధికారులను ఆదేశించినట్లు పేర్కొన్నారు. ఇదిలా ఉండగా ఈ లేఖపై తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి స్పందిస్తూ సరిపడా నిల్వలు ఉన్నాయని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేస్తుంటే, రాష్ట్రంలో యూరియా అందుబాటులో లేక రైతుల పరిస్థితి దయనీయంగా మారిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. యూరియా నిల్వలు బ్లాక్ మార్కెట్ కి తరలుతున్నాయా లేక కృత్రిమ కొరత సృష్టిస్తున్నారా అనే అనుమానాలు రైతులలో వ్యక్తమవుతున్నాయని ఆయన తెలిపారు. అంగట్లో అన్నీ ఉన్నా అల్లుడి నోట్లో శని అన్న చందాన రాష్ట్ర ప్రభుత్వం పరిస్థితి తయారయ్యిందని ఎంపీ ఎద్దేవా చేశారు. తక్షణమే కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని యూరియా కొరత సమస్యను పరిష్కరించి, రైతుల అనుమానాలు నివృత్తి చేయాలని కోరారు.

డీఎస్సీ అభ్యర్థులకు ఏపీ యూఎస్

ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో అభినందనలు

విశాలాంధ్ర-ఆత్మకూరు: ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం ఏపీ యుఎస్ ఆత్మకూరు డివిజన్ శాఖ ఆధ్వర్యంలో, నూతనంగా మెగా డీఎస్సీలో ఎంపికైన విజేతలకు అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా ప్రధాన కార్యదర్శి పట్నం అనిల్ కుమార్ మాట్లాడుతూ నూతనంగా ఉపాధ్యాయులు ఎన్నికైనటువంటి ఏపీ యు ఎస్ సంఘం ద్వారా శుభాకాంక్షలు అంటూ, మీ భవిష్యత్తులో ఉద్యోగరీత్యా ఏమైనా సమస్యల వచ్చిన పరిష్కారానికి నిరంతరం తాము అందుబాటులో ఉంటామని అయన అన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్సీ విజేతలు అయినటు వంటి 8మంది జిల్లా మొదట ర్యాంక్ సిహెచ్ వెంకటరెడ్డి, డి సురేష్, బి.హరికృష్ణ, కే.చంద్ర. ఎస్ పుష్ప, ఎన్.శ్రీనివాసులు, పి. స్రవంతి,పి. సునీత నూతన ఉపాధ్యాయుల కు యూనియన్ తరపున సర్వీస్ రిజిస్టర్ మరియు బ్యాగును బహుకరించారు.

రాపూరులో భక్తి శ్రద్ధలతో మిలాడినబి వేడుకలు

విశాలాంధ్ర-రాపూరు: మత సమర స్యానికి ప్రతీక ప్రవక్త జన్మదిన వేడు కలు రాపూరు లో గురువారం రాత్రి నుండి తెల్లవారుజామువరకూ మీలాదున్నబిను పురస్కరించుకుని ముస్లిం సోదరులు భక్తి శ్రద్దలతో ప్రత్యేక ప్రార్థనలను నిర్వహించారు. పఠాన్ మహబూబ్ బాషా,పఠాన్ బాబు,సయ్యద్ ముల్లా ఉమర్ ఆధ్వార్యా న జరిగిన కార్యక్రమంలో ఇస్లాం శాంతియుత జీవనానికి మార్గమ న్నారు. హింసకు ఇస్లాం లో చోటు లేదన్నారు. సమాజంలో అసాంఘిక కార్యకలాపాలు సాగించేవ్యక్తులను, పరులను బాధపెట్టే వ్యక్తులను అల్లాహ్ క్షమించడని వివరించారు. రాపూరు లోని షాదిమంధిర్ లో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో మాజీ షాధిమంజిర్ చెర్మన్ గౌస్ ఫీర్ మాట్లాడుతూ మీలాదున్నబి మహమ్మద్ ప్రవక్త జయంతిని పుర స్కరించుకుని నిర్వహిస్తారన్నారు. అన్నదాన కార్యక్రమాన్ని నిరుపేద లు సద్వినియోగం చేసుకున్నారని తెలిపారు. మత సమర స్యానికి మీలాదున్నబి పండుగ ప్రతీక అన్నారు. ముస్లిం పెద్దలు, ముస్లీం సోదరు లు తదితరులు పాల్గొన్నారు.

శ్రీకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో

కటారి రమణయ్య యాదవ్ కు ఘన సన్మానం

విశాలాంధ్ర-ఆత్మకూరు: రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి సహకారంతో ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ బోర్డు రాష్ట్ర డైరెక్టర్‌గా నియమించబడిన నెల్లూరు జిల్లా మర్రిపాడుకు చెందిన కటారి రమణయ్య యాదవును ఆత్మకూరు పట్టణంలోని శ్రీకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో వారి అభిమానులు, సన్నిహితులు వారిని ఘనంగా సన్మానించి సంబరాలు నిర్వహించారు. ఆత్మకూరు పట్టణంలోని బివిఎస్ఆర్ సెంటర్ వద్ద భారీ కేకును ఏర్పాటుచేసి రమణయ్య యాదవ్ తో కేక్ కట్ చేయించి,స్వీట్లు పంచి భారీగా బాణాసంచా కాల్చి సంబరాలు నిర్వహించారు. ఆనం రామనారాయణ రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకృష్ణ సేవాసమితి అధ్యక్షులు మరియు యాదవ ఉద్యోగ సంఘాల రాష్ట్ర అధ్యక్షులైనా గుర్రం నాగేశ్వరరావు, ఆత్మకూరు పట్టణ మున్సిపల్ కౌన్సిలర్ పెంచలయాదవ్, శ్రీకృష్ణ సేవా సభ్యులైన కటారి. సుధాకర్ యాదవ్, రమణయ్య యాదవ్, అంబటి నాగేశ్వరరావు, అయ్యన్న యాదవ్, ఎలగాల కృష్ణయ్య యాదవ్, మల్లికార్జున యాదవ్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీత కటారి రమణయ్య మాట్లాడుతూ తనకు ఈ పదవి ఇచ్చిన ముఖ్యమంత్రి దేవాదాయ శాఖ మంత్రిగిరినాయుడు హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నానని ఆత్మకూరులో నన్ను ఘనంగా సన్మానించిన మా ఆత్మీయులు బంధువులు,సన్నిహితులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు. తనపై నమ్మకంతో ఇచ్చిన ఈ పదవికి తగిన విధంగా బాధ్యతతో పనిచేస్తానని తెలిపారు.

ఉత్తమ టీచర్ దుగ్గినపల్లి రాజ కుమార్

విశాలాంధ్ర- రాపూరు: గురుపుజోత్సవంను పురస్క రించుకొని పొదల కూరు ఉన్నత పాఠశాల యందు స్కూల్ అసిస్టెంట్ ఇంగ్లీష్ పనిచేస్తున్న దుగ్గిన పల్లి రాజ్ కుమార్ జిల్లా ఉత్తమ టీచర్ అవార్డు కు ఎంపిక కాబడిన సంద ర్భంగా శుక్రవారం కలెక్టర్ ప్రాంగణంలో తిక్కన భవనం యందు నెల్లూరు జిల్లా విద్యాశాఖధి కారి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ సత్కరిం చారు. ఈ సందర్భంగా డిఈఓ కలెక్టర్ మాట్లాడుతూ అంకిత భావనతో పని చేసే ఇంగ్లీష్ టీచర్ రాజ్ కుమార్ జిల్లా ఉత్తమ టీచర్ అవార్డుకు ఎంపిక కావడంతో అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీచర్స్ అసోసి యేషన్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి దూడల పెంచలయ్య, నెల్లూరు జిల అధ్యక్షు లు దుగ్గినపల్లి రవి ప్రసాద్,తూర్పుకంభంపాడుఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అరుణ మరియు ఎంటిపి సభ్యులు హాజరయ్యారు.

కొమ్మలపూడిలో ఉట్టి మహోత్సవం

విశాలాంధ్ర-మనుబోలు: గత తొమ్మిది రోజులుగా మనుబోలు మండలం కొమ్మల పూడిలో సర్పంచ్ బందెల వేణుగోపాల్ ఆధ్వర్యంలో వినాయక చవితి ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం చివరి రోజు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఉట్టి మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. చిన్నారులు ఉట్టి కొట్టడంతో విగ్రహ ఏర్పాటు ప్రాంగణం అందర్నీ అలరించింది. ఉభయకర్తలుగా కమిటీ మెంబర్లు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో బందెల మల్లికార్జున్, శ్రీనివాసులు ,సుజిత్, భాను ప్రకాష్, సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

బిఆర్.ఆక్స్ ఫర్డ్‌లో ఘనంగా టీచర్స్‌డే వేడుకలు

విశాలాంధ్ర -కందుకూరు: కందుకూరు పట్టణంలోని బి.ఆర్ ఆక్స్ఫర్డ్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో పామూరు రోడ్డు నందు స్పోర్ట్స్ క్యాంపస్ లో శుక్రవారం టీచర్స్ డే సెలబ్రేషన్స్ ఘనంగా జరిగాయి. వందలాది విద్యార్థుల మధ్య కార్యక్రమానికి వచ్చిన ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులను యాజమాన్య సిబ్బంది వారు ఘనంగా సన్మానించి, అందరికీ బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా బి.ఆర్ ఆక్స్ ఫర్డ్ విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కరరావు మాట్లాడుతూ విద్యార్థి జీవితాన్ని సరైన దారిలో పెట్టేది గురువన్నారు. విద్యాసంస్థల డైరెక్టర్ జి.బాల భాస్కరరావు మాట్లాడుతూ ఉత్తమమైన వ్యక్తిని తయారు చేయడమే విద్య పరమార్ధమని అది ఒక్క గొప్ప ఉపాధ్యాయుల చేతిలోనే ఉందన్నారు.ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల కరస్పాండెంట్ బండి వెంక టేశ్వర్లు, అకడమిక్ డైరెక్టర్ బి.నరేంద్రబాబు,కాలేజ్ ప్రిన్సిపాల్ అబ్బూరి వెంకటేశ్వర్లు, కాలేజ్ డీన్ షావుల్ హమీద్, ప్రిన్సిపాల్స్ ఇర్ఫాన్, పొన్నగంటి వెంకటరావు, వెంకా రెడ్డి, శ్రీ వివేక డిగ్రీ కాలేజ్, ఐఐటి అండ్ మెడికల్ అకాడమీ, ఒలంపియాడ్ స్కూల్ ల డీన్, ప్రిన్సిపాల్స్, తదితర ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మెన్‌గా బెజవాడ వంశీ కృష్ణారెడ్డి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు:కోవూరు నియోజకవర్గ వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మెన్ గా విడవలూరు మండలానికి చెందిన బెజవాడ వంశీకృష్ణా రెడ్డి నియామిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. బెజవాడ వంశీ కృష్ణా రెడ్డి కోవూరు వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మెన్ గా నియమితులైన సందర్భంగా నెల్లూరు నగరం మాగుంట లేఔట్ లోని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి నివాసంలో కోవూరు నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి బెజవాడ వంశీ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. బెజవాడ వంశీ కృష్ణా రెడ్డికి ఎఎంసి పదవి వరించిన నేపథ్యంలో పెద్ద సంఖ్యలో నెల్లూరులోని వేమిరెడ్డి నివాసానికి చేరుకున్న విడవలూరు మండల టీడీపీ నాయకులు బాణా సంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు.ఈ సందర్భంగా ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గార్లకు ఎఎంసి ఛైర్మెన్ బెజవాడ వంశీ కృష్ణా రెడ్డి కృతజ్ఞతలు తెలియ చేశారు. తనకు అభినందనలు తెలిపిన కోవూరు నియోజకవర్గ టిడిపి కార్యకర్తలకు ఆయన ధన్యవాదాలు తెలియచేసారు.

పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షలను విజయవంతంగా నిర్వహించాం: డిఆర్వో

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు:జిల్లాలో ఈనెల ఏడో తారీఖున నిర్వహించనున్న ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షలను ఎటువంటి అవకతవకలు లేకుండా విజయవంతంగా నిర్వహించాలని జిల్లా రెవెన్యూ అధికారి ఎన్.విజయ కుమార్ అన్నారు. శుక్రవారం స్థానిక కలెక్టర్ కార్యాలయంలోని ఎస్ ఆర్ శంకరన్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు సంబంధిత శాఖ అధికారులు, చీఫ్ సూపరింటెంట్లు, యాజమాన్యాల ప్రతినిధులు వారితో పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివారం నాడు రెండు పూటలా పరీక్ష నిర్వహించడం జరుగుతుందని ఈ పరీక్ష ద్వారా ఫారెస్ట్ డిపార్టెంట్లో బీట్ ఆఫీసర్లు మరియు అసిస్టెంట్ బీట్ ఆఫీసర్ పోస్టులకు పరీక్ష నిర్వహించడం జరుగుతున్నది అన్నారు.మొత్తం 15 కాలేజీలలో 6600 మంది పోటీ పరీక్షలు హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు. పరీక్ష సమయంలో నిరంతర విద్యుత్తు ఉండేలా చూడాలన్నారు. పోటీ పరీక్షలు హాజరయ్యే వారికి ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా చూడాలన్నారు. , ఫస్ట్ ఎయిడ్ కేంద్రాన్ని మరియు త్రాగునీటి వసతిని అందుబాటులో ఉంచాలన్నారు. చీఫ్ సూపర్ ఇంటెండెంట్ లు మరియు ఇన్విజిలేటర్లు బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, చీఫ్ సూపర్ ఇంటెండెంట్లు, ఇన్విజిలేటర్లు, కాలేజీ యాజమాన్యాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

గురు ప్రపూర్ణ పురస్కారాన్ని అందుకున్న గుండాల

విశాలాంధ్ర బ్యూరో -నెల్లూరు: డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ 137వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. తొలుత డాక్టర్ రాధాకృష్ణన్ కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా వారికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమం మున్సిపల్ కార్పొరేషన్ హై స్కూల్ క్రాంతి నగర్ దర్గామిట్ట నెల్లూరు నందు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విశ్రాంత విద్యాశాఖ అధికారి మరియు ప్రభుత్వ జిల్లా విద్యాశిక్షణ సంస్థ డైట్ పల్లిపాడు విశ్రాంత ప్రిన్సిపల్ డాక్టర్ పూండ్ల రమేష్, విశ్రాంత రెవెన్యూ శాఖ అధికారి ఓఎస్డి పెంచల రెడ్డి, సర్వేపల్లి చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు సర్వేపల్లి శివకుమార్,, ఉచ్చి భువనేశ్వరి ప్రసాద్, సృజన సాహిత్య సాంస్కృతిక వేదిక అధ్యక్షులు దగ్గుపాటి రాధాకృష్ణ, బాల భవన్ డైరెక్టర్ గోవిందరాజుల సుభద్ర దేవి నెల్లూరు జిల్లా రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి పాతూరి అన్నపూర్ణ, జయప్రకాష్ తదితరులు హాజరైనారు. జిల్లాస్థాయిలో వివిధ పాఠశాలల్లో ఉపాధ్యాయులుగా విశిష్ట సేవలు అందజేసిన కొంతమంది ఉపాధ్యాయులకు ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలను ప్రధానం చేశారు. మున్సిపల్ కార్పొరేషన్ హైస్కూల్ వెంగళరావు నగర్ నెల్లూరు నందు తెలుగు ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న గుండాల నరేంద్రబాబుకు గురు ప్రపూర్ణ పురస్కారం ప్రదానం చేసి శాలువా, ప్రశంసా పత్రం, గంధపు మాలతో ముఖ్య అతిథులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఒకవైపు తెలుగు ఉపాధ్యాయుడిగా,తెలుగు భాషకు, కవిగా, బాల సాహితీ వేత్తగా, గేయ రచయితగా మరొకవైపు ఎన్సిసి ఆఫీసర్ హోదాలో నరేంద్రబాబు చేస్తున్న విశిష్ట సేవలను కొనియాడారు. విద్యా రంగానికి మరెన్నో విశిష్ట సేవలను అందజేసి భవిష్యత్తులో మరెన్నో పురస్కారాలను అందుకోవాలని ముఖ్య అతిథులు ఆకాంక్షించారు.

మెడికవర్ హాస్పిటల్‌లో ఎండోవాస్కులర్ సర్జరీ సేవలు ప్రారంభం

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు:"షుగరు పేషెంట్స్ కాళ్ళు, వేళ్ళు కోల్పోకుండా రక్త ప్రసరణ మెరుగు పరుచుకునే చికిత్స వెరికోస్ వెయిన్స్‌కు ఆధునిక చికిత్స డయాలిసిస్ పేషెంట్స్‌కు ఆధునిక సర్జరీలు మన నెల్లూరులోనే మెడికవర్ హాస్పటల్‌లో అందుబాటులోకి వచ్చాయి. మెడికోవర్ ఆసుపత్రి, నెల్లూరులో వాస్కులర్ ఎం,డో వాస్కులర్ సర్జరీ విభాగం ప్రారంభమైంది. ఇప్పటి వరకు హైదరాబాద్ లేదా చెన్నై వంటి పెద్ద నగరాలుకు వెళ్లాల్సిన అవసరం ఉన్న రక్తనాళ మరియు రక్త ప్రసరణ సంబంధిత ఆధునిక చికిత్సలు ఇకపై నెల్లూరులోనే మెడికవర్ అందుబాటులోకి రానున్నాయి. ఈ కొత్త విభాగం ముఖ్యంగా మధుమేహ రోగులలో పాదాల సమస్యలు, రక్తనాళాల మూసుకుపోవడం వల్ల కలిగే నయంకాని గాయాలు వంటి సమస్యలకు ప్రత్యేక పరిష్కారం అందించనుంది. షుగరు పేషెంట్స్ కాళ్ళు, వేళ్ళు కోల్పోకుండా రక్త ప్రసరణ మెరుగు పరుచుకునే చికిత్స (అంప్యుటేషన్లు నివారించడం) ఈ విభాగం ప్రధాన లక్ష్యం. వేళ్ళు నల్ల బడుట, దీర్ఘ కాలంగా పుండ్లు మానకపోవడం మొదలగు సమస్యలకు వాస్కులర్ సర్జర్ లోని ఆంజియో ప్లాస్టి స్టెంటింగ్ మరియు బైపాస్ ఆపరేషన్స్ ద్వారా చికిత్స పొంద వచ్చునులాగే, కిడ్నీ వ్యాధిగ్రస్తులు డయాలసిస్ కోసం అవసరమైన ప్రత్యేక శస్త్రచికిత్సలు కూడా ఇక్కడే చేయబడతాయి. వెరికోస్ వెయిన్స్ సమస్యలతో బాధపడుతున్న రోగులకు కూడా అత్యాధునిక శస్త్రచికిత్సలు చికిత్సలు అందించబ డతాయి. ఈ విధానం వల్ల త్వరగా కోలుకోవడం, నొప్పి తగ్గడం, తిరిగి సాధారణ జీవనశైలిలో చేరటం సాధ్యమవుతుంది."వాస్కులర్ సర్జన్ డాక్టర్ వై సుదర్శన్ రెడ్డి చేరిక తో ఈ విభాగం నెల్లూరులో ప్రారంభమవడం వల్ల రోగులు ఇకపై పెద్ద పట్టణాలకు వెళ్ళే ఇబ్బంది లేకుండా, అత్యున్నత స్థాయి రక్తనాళ మరియు రక్త ప్రసరణ సంబంధిత ఆధునిక చికిత్సలు ఇకపై స్వస్థలంలోనే పొందగలరు" అన్నారు. రక్త నాళాలు చికిత్సరక్తం గడ్డ కట్టడం, ఇతర రక్త ప్రసరణ సమస్యలకు ట్రీట్మెంట్ అందుబాటులో కలదు అని కన్సల్టెంట్ వా స్కులర్ ఎండో వాస్కులర్ సర్జన్,డాక్టర్ సుదర్శన్ రెడ్డి తెలిపారు ఈ కార్యక్రమం లో సెంటర్ హెడ్ జి. రంజిత్ రెడ్డి, మెడికల్ సూపరడెంట్ అభిజిత్, మార్కెంటింగ్ హెడ్ వేణు గోపాల్ రెడ్డి పాల్గొన్నారు.

ప్రమాణ స్వీకారం చేసిన పిఏసిఎస్ చైర్మన్

- ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి

విశాలాంధ్ర-కావలి: కావలి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (పిఏసిఎస్) చైర్మన్ గా కాటా భాస్కర్ రెడ్డి, డైరెక్టర్లు గా సోమయ్యగారి రమణ, కమతం ప్రసాద్ ప్రమాణ స్వీకారం చేశారు. కావలి శివాలయం పక్కన గల కల్యాణ మండపంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి పాల్గొన్నారు. తమకు అప్పగించిన బాధ్యతలను నెరవేరుస్తామని చైర్మన్, డైరెక్టర్లు ఈ సందర్భంగా తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడిన వారికి పదవులు ఇవ్వడం జరిగిందని తెలిపారు. పార్టీ కష్ట నష్టాల్లో ఉన్నప్పుడు పార్టీ వెన్నంటి ఉండిన ప్రతి ఒక్కరికీ పదవుల్లో ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. సొసైటీ ద్వారా అందే ఋణలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.. ఈ కార్యక్రమంలో ఎఎంసీ చైర్మన్ పోతుగంటి అలేఖ్య, టీడీపీ కావలి పట్టణ ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, కావలి రూరల్ మండలం టీడీపీ అధ్యక్షులు ఆవుల రామకృష్ణ, కండ్లగుంట

మధుబాబు నాయుడు, పోట్లూరు శ్రీనివాసులు, దగుమాటి మాల్యాద్రి రెడ్డి, జలదంకి మండల టిడిపి అధ్యక్షులు మధుమోహన్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ మస్తాన్, చిలకపాటి శ్రీనివాసులు, జనిగర్ల మహేంద్ర యాదవ్, పలు సొసైటీల ప్రెసిడెంట్లు, సాగునీటి సంఘాల అధ్యక్షులు, రైతులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

7వ తేదీ నెల్లూరులో చెన్నై హాస్పిటల్స్ ఇన్ఫర్మేషన్ సెంటర్ నందు మెగా ఉచితవైద్య శిబిరం

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నెల్లూరు నగరంలో గత13 సంవత్సరాలుగానెల్లూరు జిల్లా ప్రజలకు ఎన్నో అధునాతన వైద్య సేవలు అందిస్తున్న చెన్నై హాస్పిటల్స్ ఇన్ఫర్మేషన్ సెంటర్ ఆధ్వర్యంలో చెన్నైలోని ప్రైమ్ ఇండియన్ హాస్పిటల్స్ వారి సహకారంతో ఈనెల 7వ తేదీ ఆదివారం ఉదయం పది గంటలకు సరస్వతి నగర్ లోని రత్నం హైస్కూల్ ఎదురుగా గల చెన్నై హాస్పిటల్స్ ఇన్ఫర్మేషన్ సెంటర్ నందు ఈ మెగా వైద్య శిబిరం జరుగుతోంది. ఈ వైద్య శిబిరంలో ప్రైమ్ ఇండియా హాస్పిటల్స్ చైర్మన్, ప్రముఖ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ ఆర్ కన్నన్, షుగర్ వ్యాధి వైద్య నిపుణులు కొత్తండమోధరన్, ప్రముఖ ఎముకల వైద్య నిపుణులు డాక్టర్ వేలు మురుగన్, ప్రముఖ నర్మల వ్యాధి వైద్య నిపుణులు డాక్టర్ శ్రీవర్ధన, ప్రముఖ స్త్రీల వైద్య నిపుణులు డాక్టర్ చిత్ర భాస్కరన్, లు పాల్గొంటారు అదే విధంగా ఈ నెల 7వ తేదీ నిర్వహించే ఈ వైద్య శిబిరము నందు వచ్చేటువంటి రోగులకు అవసరమైన ఈసీజీ బీపీ షుగర్ తదితర పరీక్షల ఉచితంగా చేయడం జరుగుతుంది ప్రైమ్ హాస్పిటల్ గత 16 సంవత్సరాలుగా చెన్నైలోని అత్యంత అధునాతనమైన వైద్య సేవలు అందిస్తూ ఈరోజు వారి యొక్క సేవలను నెల్లూరు జిల్లా ప్రజలకు విస్తారంగా అందించేందుకు ప్రతినెల ఒకరోజు నెల్లూరులో తమ శిబిరం క్యాంపు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఈ అవకాశాన్ని నెల్లూరు జిల్లా వాసులంతా వినియోగించుకోవాలని రమేష్ కోరారు ఈ విలేకరుల సమావేశంలో ప్రైమ్ ఇండియా హాస్పిటల్ చెందిన దామోదర్, సతీష్, తదితరులు పాల్గొన్నారు